
# శ్రీరామచంద్రుడు



- యర్రా సుధాచంద్ర

"తరువాత సగం తెరచి చూసినా, వివాహానికి ముందు మాత్రం కళ్ళు తెరచి చూడు" - బెంజిమిన్.

కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ చేయటం, వెంటనే ఒక ప్రైవేట్ కంపెనీలో, మంచి శాలరీతో జాబ్ ఆఫర్ రావటం, దానిలో చేరగానే, పెళ్ళి సంబంధాలు రావటం, అందులో ఒకటి పెళ్ళి చూపుల దాకా రావటం, అన్నీ ఒకే నెలలో జరిగిపోయాయి త్వరత్వరగా.

మొదటి పెళ్ళిచూపులు కావటం వల్లనేమో చాలా 'టెన్స్' అవుతున్నాను.

అప్పటికీ 'అన్నయ్య' చెప్పాడు "వర్ధన్' నాకు ఆరు నెలలుగా తెలుసు. చాలా మంచివాడు. నువ్వు కంగారుపడకు అని. కాకపోతే నాన్న గారిని ఒక్కటే కోరాను. "ఈ పెళ్ళి చూపుల తతంగం ఇంటిలో వద్దు. ఏదైనా హోటల్‌లో అరేంజ్ చేయమని".

నా కోరికను మన్నించి ఈ హోటల్‌కి తీసుకొచ్చారు. 'అమ్మకి ఇలా హోటల్‌లో అరేంజ్ చేయటం నచ్చలేదు. తను రానంది.

అతను ఎలాంటివాడో, నాకు నచ్చుతాడో లేదో. నేను అతనికి నచ్చుననే సమస్యే లేదు. నా 'అందం' మీద నాకంత నమ్మకం మరి. ఇలా ఆలోచనలతో సతమతమవుతుండగానే, అతను రానే వచ్చాడు బైక్ మీద.

అన్నయ్య, అతనిని నాన్నగారికి పరిచయం చేయటం అంతా, దూరంగా కూర్చుని ఉన్న నేను గమనిస్తూనే ఉన్నాను.

వాళ్ళు కొద్దిసేపు మాట్లాడుకుని, మెల్లగా నేనున్న

చేటుకోవటం చూసి మరింత 'టెన్స్' అయ్యాను.

"మా చెల్లాయి 'ప్రణీత', ఇతను "వర్ధన్‌రామ్" అంటూ అన్నయ్య పరిచయం చేశాడు.

"హలో" అన్నాడతను నన్నే చూస్తూ... "హాయ్" అన్నాను చిన్నగా అతని వంక సరిగ్గా చూడకుండానే.

హోటల్ గార్డెన్‌ని, చూస్తుండిపోయాను కాసేపు.

అన్నయ్య, నాన్నగారు "కొద్దిసేపు అలా వెళ్ళొస్తాం" ఫ్రీగా మాట్లాడుకోండన్నట్లుగా చెప్పి వెళ్ళారు.

నాకు మరింత సిగ్గుగా అనిపించింది.

"స్త్రీకి సిగ్గే ఆభరణం, అలంకారం" అని ఎప్పుడో చదివిన జ్ఞాపకం. అది మిమ్మల్ని చూసే, ఐమీన్, మీలాంటి వాళ్ళని చూసే చెప్పారనుకుంటాను" అన్నాడు.

నేనేమీ మాట్లాడలేదు.

"ఇంట్లో వద్దు. హోటల్‌లో అరేంజ్ చెయ్యమని చెప్పారంటే మీరెంతో డేరింగ్ అనే అభిప్రాయంతో వచ్చాను. కానీ మీరింత 'డల్' అని నేను ఎక్స్‌పెట్ చెయ్యలేదు" అన్నాడు.

చివ్వున తలెత్తి అతని వంక సూటిగా చూశాను.

"అఫ్‌కోర్స్, మీకళ్ళింత యాక్టివ్ అని కూడా ఊహించలేదనుకోండి" అన్నాడు నవ్వుతూ.

వెంటనే నేనూ నవ్వాను చిన్నగా. బెరుకు కాస్త తగ్గినట్లనిపించింది. అతను వాళ్ళ అమ్మా, నాన్న, అన్నా, వదినల గురించి చెప్పాడు. అందరూ తన అభిప్రాయానికే విలువిస్తారట. వాళ్ళు నల్గురూ డాక్టర్లే. ఇతనొక్కడే ఇంజనీర్‌అట. నీకు నచ్చితే మాకూ ఓ.కె. అని చెప్పారట. అతనలా చెప్తుంటే, అతన్నే గమనిస్తూండిపోయాను. మనిషి 'చామనచాయ రంగు' మంచి పొడగరి కావటం వల్లనేమో సన్నగా కనిపిస్తున్నాడు. స్మయిలింగ్ ఫేస్‌తో, చూడగానే ఆకట్టుకునే మీసకట్టుతో, సన్నగా ఉన్నా దృఢంగానే ఉన్నాడు.

"నాకు, మీరు చూడగానే నచ్చారు. అలాగని నేను మీకు నచ్చాలనేంలేదు కదా! చెప్పండి. నన్ను కొశ్చన్ చేయాలనుందా?" అన్నాడు. అవునన్నట్లు తల ఊపాను. అడగండి అన్నట్లు చూశాడు.

"మీకు సిగరెట్ స్మోకింగ్, డ్రింక్ వగైరా అలవాట్లున్నాయా" అడిగాను. వెంటనే సమాధానంగా నవ్వాడు.

నవ్వితే ఏమిటర్థం. ఉందనా, లేదనా? నా ఆలోచన గమనించినట్లుగా అన్నాడు. "సిగరెట్ అలవాటు లేదు. కాలేజ్ డేస్‌లో ఒకసారి, జాబ్‌లో జాయినయ్యాక ఒకసారి పార్టీలో డ్రింక్ తీసుకున్నాను" అంతే.

"మరి ఇంతకుముందెందుకు నవ్వారు?" అడిగాను అనుమానంగా.

"ఈ అలవాట్లున్నాయని ఒప్పుకుంటారా ఎవరయినా? అదీ అమ్మాయి నచ్చాక, ఆమెని దక్కించుకునే ప్రయత్నం చేస్తారు కానీ, అందుకే నవ్వొచ్చింది. కానీ నేను మాత్రం నిజమే చెప్పాను. మీరు నమ్మితే నమ్మొచ్చు, లేకపోతే లేదు."

"చూడండి "ప్రణీతా", ఈ కొద్ది 'మాటల' ప్రయత్నంలో మీరు నన్ను, నేను మిమ్మల్ని, పూర్తిగా తెలుసుకోవటం సాధ్యపడదు. నాకు మీ అందం, అణకువ, చదువు, సంస్కారం, మీ ఫామిలీ అన్నీ నచ్చాయి. ఇక మన అభిరుచులూ, అలవాట్లు, లోటుపాట్లు ఇవన్నీ తెలియాలంటే కొంతకాలం మనం ఫ్రెండ్లీగా మూవ్ అవక తప్పదు. అదీ మీకిష్టమయితేనే. ఏమంటారు?" అడిగాడు.

ఓ.కె. అన్నాను. వెంటనే జేబులో నుండి "కీ" చైన్ తీసి ఇచ్చాడు. "ఇది నా రూం కీ. నేనున్నా లేకపోయినా మీరు నా రూంకి రావచ్చు. నాగురించి నేను లేనప్పుడు కూడా తెలుసుకోవచ్చు. ఇది నా సెల్ నెం. మీకెప్పుడు ఫోన్ చేయాలనుకుంటే, అప్పుడు చెయ్యొచ్చు. ఇది నా విజిటింగ్ కార్డ్. అట్ ఎనీ టైమ్ మిమ్మల్ని మీట్ అవటం నాకు సంతోషమే కానీ, అభ్యంతరం కాదని చెప్పటమే నా ఉద్దేశం. ఓ.కె" అన్నాడు. "తలూపాను" సమాధానంగా.

రెండు నెలలు గడిచినయ్. రోజూ గుడ్‌మార్నింగ్ అని గుడ్‌నైట్ అని ఫోన్లలో చెప్పుకోవటం పరిపాటైపోయింది మా ఇద్దరికీ. వారానికి రెండు, మూడు రోజులు ఆఫీస్ అవర్స్ అయ్యాక కల్సుకోవటం, తరచుగా మా ఇంటికి వస్తూండటం వల్ల మా ఇంట్లో మెంబర్లా కల్సిపోయాడు. నాకూ చాలావరకు బెరుకు తగ్గి అతనితో ఫ్రీగా మూవ్ అవగలుగుతున్నాను. ఈరోజు 'వాలంటైన్స్‌డే'. రోజూ ఉదయమే గుడ్‌మార్నింగ్ చెప్పే వర్ధన్ ఇంతవరకూ ఫోన్ చేయలేదు. సెల్ కూడా ఆఫ్ చేశాడు. ఆఫీస్‌కని బయలుదేరినదాన్ని వెళ్ళకుండా అతని రూమ్‌కి వెళ్ళాను. లాక్ చేసుంది. నా దగ్గరున్న కీతో లోపలికి వెళ్ళాను. అతను లేకుండా ఆ రూమ్‌కి వెళ్ళడం ఇదే మొదటిసారి. ఎక్కడివక్కడ నీట్‌గా సర్దినట్లుగా ఉన్నాయ్...

టేబుల్ మీది అలారం 'టైంపీస్'ని పట్టుకుని చూశాను. అది నాకెంతో నచ్చింది మొదటిసారి చూసినప్పుడే. దానిక్రింద పెట్టి ఉన్న కవర్ నన్నాకర్షించింది. కవర్‌ని త్రిప్పి చూశాను. నాపేరే వ్రాసి వుంది పైన ఐ లవ్ యూ అని ప్రింట్ చేసి ఉన్న కార్డ్. 'ఎక్కడకు వెళ్ళుంటాడు?' అని మనసులో ప్రశ్నించుకున్నాను. అరమరలో ఉన్న బుక్స్ చూసి అతని టేస్ట్‌ని మెచ్చుకోకుండా ఉండలేకపోయాను.

"పుస్తక ప్రియులు సాధారణంగా గొప్ప ఆలోచనగల వారుగా, ఉత్తమ అభిప్రాయాలు గల వారిగా ఉంటారుట".

పెద్ద ఫైల్ కనిపించింది. ఏమిటా అని తెరచి చూశాను. మార్క్‌లిస్ట్‌లు, సర్టిఫికెట్లు కనిపించాయి. టెన్త్ టు బిఇ వరకూ అన్ని ఫైల్ చేసున్నాయందులో. లోపల పెట్టేసి, నేను తెచ్చిన రెడ్ రోజెస్ ఫ్లవర్ బొకేని టేబుల్ మీదుంచి లాక్ చేసివచ్చేశాను.


మరుసటి రోజు బెంగుళూరులో మా ఫ్రెండ్ మ్యారేజి ఉండటంతో, మిగతా ఫ్రెండ్స్‌తో కలసి పెళ్ళికి బయలుదేరి వెళ్ళాను. పెళ్ళయిన వెంటనే అర్జంట్ పని ఉందని చెప్పి నేనొక్కత్తినే బయలు దేరి ఇక్కడకు వచ్చేసరికి రాత్రి 11.00 అయింది. ఇంటికి వెళ్ళకుండా నేరుగా 'వర్ధన్' రూమ్‌కి వెళ్ళాను. డోర్ 'లాక్' నా దగ్గరున్న కీతో ఓపెన్ చేసి లోనికెళ్ళాను. సూట్‌కేస్ ప్రక్కన పెట్టి మంచం పైన బోర్లా పడుకున్న అతన్ని చూశాను. అతన్ని డిస్టర్బ్ చేయబుద్ధి కాలేదు. చప్పుడు చేయకుండా బాత్‌రూమ్‌లోకి వెళ్ళి ఫ్రెష్ షయి వచ్చాను. చైర్ అతని దగ్గరగా లాక్కుని చేతిలోకి అలారంని తీసుకుని 12.00 గంటలకి మోగేలా అరేంజ్ చేసి కళ్ళు మూసుకున్నాను. నాకు తెలీకుండానే నిద్రపట్టేసింది. రింగ్ సౌండ్‌కి నాకు మెలకువ వచ్చింది.

వెంటనే సిద్ధంగా ఉంచుకున్న బొకేని, లేచి కూర్చుని, ఇది కలా, నిజమా అని నోరు తెరచి చూస్తున్న అతని చేతికందిస్తూ "విష్ యూ హాపీ బర్త్‌డే మై డియర్ రామ్" అంటూ, మంచం మీద అతనికి దగ్గరగా కూర్చున్నాను.

అప్పటికి చలనం వచ్చి "థాంక్యూ ప్రణీ" అంటూ నా చేతిలో చేయి వేశాడు.

## ఎలా ఉంటుంది?

ఇ.వి.వి. చిత్రంలో తాజాగా చిరంజీవి నటించబోతున్నాడన్న వార్త ఇండస్ట్రీ అంతా స్ప్రెడ్ అయ్యింది. అయితే నిన్నటి చేదు అనుభవం 'అల్లుడా మజాకా'ని మర్చిపోలేని స్థితిలో ఉన్నారు చాలామంది. కారణం అత్తని, భార్యనీ సమదృష్టితో స్పందిస్తూ రొమేన్సు చేయడం. కొన్ని మహిళా ఉద్యమాలు కూడా దుమ్మెత్తిపోసాయి. అయితే ఈసారి 'ఎత్తుగడ' ఎలా ఉంటుందన్నదే ఎవరికీ అంతుబట్టడం లేదు. ఇ.వి.వి. చిరుల కాంబినేషన్ ఈసారేమవుతుందో!



విద్యుత్ షాక్ కొట్టినట్లుగా అనిపించింది నాకు.

"అవును. బెంగుళూరు నుండి ఎప్పుడొచ్చావ్? నీకు నా బర్త్‌డే అని ఎవరు చెప్పారు?" వెంట వెంటనే అడిగాడు.

"సరాసరి ఇటే వచ్చాను. వెళ్ళేముందు నీ రూమ్‌కి వచ్చాను. అప్పుడే సర్టిఫికేట్స్‌లో నీ డేట్ ఆఫ్ బర్త్ చూశాను. అందుకే నేరుగా ఇటే వచ్చాను నీకోసం" అన్నాను.

ఎడ్మైరింగ్‌గా చూశాడు నా వంక. "పరిచయమై 2 నెలలు కూడా పూర్తి కాలేదు. ఒకరికొకరం ఏమౌతామని ప్రణీ, నామీద నీకింత అభిమానమెందుకు" అంటూ నా కళ్ళ లోతుల్లోకి చూశాడు ప్రేమగా.

ఖరీదైన ఆఫ్‌వైట్ చుడీదార్‌లో, పెళ్ళి కని చేసుకున్న అలంకరణలో అసలే అందగత్తెనైన నేను, మరింత ఎట్రాక్టివ్‌గా ఉండి ఉంటానని నాకు తెలుసు. అది అతని చూపుల్లో మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అతి దగ్గరగా, నగ్నంగా కనిపిస్తున్న అతని విశాలఛాతి నాలోనూ ఏవో ప్రకంపనలను సృష్టిస్తోంది.

ఈ భావాల్ని కప్పిపుచ్చుకోవటానికన్నట్లుగా, మూనంగా తలవాల్చాను. తన చేతుల్లో ఉన్న నా చేతిని తన పెదవుల దగ్గరకు చేర్చి చుంబించాడు.

మత్తుగా మూల్గింది నా దేహం.

మరికాస్త దగ్గరగా జరిగి నా ముఖాన్ని పైకెత్తి ముద్దులతో ముంచెత్తాడు. ఆగలేక తమకంతో అతన్నల్లుకుపోయాను. అతని చేతులు నా వంటి మీద ప్రాకుతున్నాయ్. చెప్పలేని హాయిని గొల్పుతున్నాయ్ అతని చేష్టలు నాకు. ఏమవుతోందో తెలీటం లేదు నాకు. ఏదో కావాలనుంది. అతన్నుండి ఏదో ఆశిస్తోంది నా తనువు. ఆ చిన్న మంచం మీదే పొర్లుతున్నాం ఇద్దరం. ఇద్దరిలో ఏదో ఆరాటం, పొందుకోరి చేస్తున్నాం పోరాటం. ఎక్కడికో ఈ పయనం, తనివితీరని తన్మయత్వం, ఎంతకీ తీరని దాహం, ఎక్కడుందో ఆవలితీరం, త్వరగా చేరాలనే ఆత్రుత అతనిలో, చేర్చుకోవాలనే తీవ్రత నాలో..

అలారం రింగ్ సౌండ్‌కి, హఠాత్తుగా మెలకువ వచ్చింది నాకు. మైగాడ్, ఇదంతా కలా... చమటలు పట్టిన నా ముఖాన్ని తుడుచుకుంటూ అతనికేసి నవ్వుతూ చూశాను.

ఆశ్చర్యంగా నాకేసి చూస్తున్న అతని చేతిలో 'బొకే' ఉంచి విషెస్ చెప్పాను.

సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. "థాంక్యూ" అంటూ నా అరచేతిని తన అరచేతితో నొక్కి వదిలేశాడు.

"సారీ ప్రణీ ఐలవ్‌యు కార్డ్ ఇవ్వాలని మనసులో ఉన్నా ధైర్యం చాలక ఇవ్వలేకపోయాను. ఒకవేళ నువ్వు నన్ను ఒక ఫ్రెండ్‌గానే చూడదల్చుకుంటే...ఈ కార్డ్ ఇవ్వడం భావ్యం కాదనిపించింది.

మనం చేరువకావడానికి, ఐ మీన్ మన పెళ్ళి జరగడానికి మొదటి అడుగు నీదే కావాలి. ఎందుకంటే నువ్వు నాకు ఓ.కె అని ఆరోజే చెప్పాను కదా! అందుకే సైలెంట్‌గా ఉండిపోయాను. నౌ అయామ్ లక్కీ, కరక్టేనా" నా కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు.

సమాధానంగా నవ్వుతూ తలదించుకున్నాను.

"సహనం కలవారు తామనుకున్న వాటినల్లా సాధించుకోగలిగే అద్భుతమైన సంకల్పశక్తిని కలిగి ఉంటారుట" ఇతనిని చూస్తే అది నిజమేననిపిస్తోంది.

హాండ్‌బాగ్‌లోంచి అతనికి గిఫ్ట్‌గా కొన్న 'బ్రాస్‌లెట్'ని తీసి అతని చేతికి పెట్టాను. అతను ఆశ్చర్యంగా చూసి వెంటనే మూతి ముడుచుకున్నాడు.

"అదేంటి రామ్, అలా అయ్యావు సడన్‌గా. నీకు ఇది నచ్చలేదా?" అడిగాను అనుమానంగా.

"అది కాదు ప్రణీ, ఎవ్వరూ లేని ఈ ఏకాంత సమయంలో, అదీ తొలిసారిగా ప్రియురాలు, ప్రియునికి ఇస్తున్న కానుక ఏమై ఉంటుందనే భావన నా నరాల్ని తియ్యగా మెలితిరిగేలా చేసింది. అది కాకపోయేసరికి డిజప్పాయింట్ అయ్యానంతే" అతని మాటల్లోని గూడార్థం, అతని కళ్ళల్లోని కోరిక గ్రహించేసరికి నా గుండె ఝల్లుమంది ఒక్కక్షణం. ఇందాకటి కల గుర్తొచ్చింది. వెంటనే లేచి నిలబడ్డాను వెళ్ళడానికన్నట్లుగా.

"ఏయ్, కోపమొచ్చిందా? సారీ ప్రణీ. కాబోయే భర్తగా నేను కోరుకున్న ప్రియురాలి నుండి ఈ ప్రియుడు ఆశిస్తున్నది 'చిరుముద్దు' అంతే. నీ శరీరాన్ని మాత్రం కాదు. నీ మనస్సు శరీరం ప్రప్రథమంగా భర్తకే అందించాలని నువ్వు కోరుకున్నట్లే, నేను నా భార్యకి మాత్రమే అంకితమివ్వాలనుకుంటాను. పేరుకే కాదు, వ్యక్తిత్వంలోనూ నేను శ్రీరామచంద్రుడినే" ఈ రాత్రికింకేం వెళతావు? మార్నింగ్ వెళుదువుగాని. అదేంటి అలా చూస్తున్నావ్, నామీద నీకు నమ్మకం లేదా?" అడిగాడు.

"అది కాదు. నామీదే నాకు నమ్మకం లేదు" అన్నాను.

"కానీ! నామీద నాకు నమ్మకం ఉంది సరేనా?" అంటూ మంచం మీద ఉన్న పరుపుని తీసి క్రింద పరుస్తూ, పడుకో, నేను మంచం మీద పడుకుంటాను" అన్నాడు. మారు మాట్లాడకుండా వెళ్ళి పడుకున్నాను. కాసేపు మౌనంగా ఎవరి ఆలోచనల్లో వాళ్ళుండిపోయాం.

"ఇంతకీ గిఫ్ట్ నీకు నచ్చలేదా?" అడిగాను.


"చాలా బాగా నచ్చింది. ఎంతమంది ప్రియులకి దక్కుతుంది ఇటువంటి అదృష్టం. కాకపోతే నేను నచ్చింది అంటున్నది బ్రాస్‌లెట్ గురించి కాదు" అన్నాడు.

"మరి" ఆశ్చర్యంగా చూశాను

"అవును ప్రణీ, కంప్యూటర్ ఇంజనీర్‌వయినా, సిగ్గూ, బిడియం కల అమ్మాయిని, ఈ అర్ధరాత్రి ఇంత ధైర్యంగా అమ్మా, నాన్నల దగ్గరకు వెళ్ళకుండా, చెప్పకుండా నాకోసం ఇంత రిస్క్ తీసుకున్నావంటే, నీకు నామీద ఎంత ప్రేమ, నమ్మకం లేకపోతే ఇలా చేస్తావు? కేవలం ఒక్క ఫోన్ చేసి 'విషెస్' చెప్పుండొచ్చుగా? కానీ నీవలా చేయలేదు. నువ్వు ఇలా రావటమే, ఇలా చేయటమే నువ్వు నాకిచ్చిన గిఫ్ట్. అందుకే ఈ గిఫ్ట్ నాకు బాగా నచ్చింది" అన్నాడు. వెంటనే అతని పెదవుల మీద గాఢముద్ర వేయాలన్న చిరుకోరికను ఆపుకుంటూ బలవంతంగా కళ్ళు మూసుకున్నాను.

కోరికంటూ కలిగేది మొదట మనసులోనే అయినా, దానికి స్పందించేది మాత్రం శరీరమే. అందుకే 'దాన్ని' మొదట త్రుంచేయవలసింది మనసులోంచే.

"పరిపూర్ణత అనేది ఆచరణ నుంచి మాత్రమే వస్తుంది" నిజం కదూ! ❊



## సిన్సియర్ సక్సెస్

*'ఫేమిలీ సర్కస్' లాంటి చిత్రాలు అనూహ్యమైన విజయాన్ని చవిచూశాయి. నిజంగా చాలా హాపీగా ఉంది అంటున్నాడు జగపతిబాబు.*

*'అదేవిటి అలా అంటున్నారు? ఫస్ట్ ఫోర్ వీక్స్ కదా బావుంది' అనడిగితే!*

*"అది చాలు! ఈరోజు సినిమా ఒక వారం సిన్సియర్‌గా ఆడి బతికి బట్టకట్టడం గగనం... ఈ సినిమా నాలుగు వారాలాడింది ఫుల్ కలెక్షన్స్‌తో. సినిమా చూసిన ప్రేక్షకుడు ఎంజాయ్ చేశాడు.*